సీఎంఆర్ఎఫ్‌ను సద్వినియోగం చేసుకోండి

● ఎమ్మెల్యే కేపీ వివేకానంద్


లబ్ధిదారుల కుటుంబానికి సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

కుత్బుల్లాపూర్, నవంబర్ 19: నిరుపేద కుటుంబాలకు ప్రభుత్వం నుంచి మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ నిధులను వైద్యఖర్చుల కోసం సద్వినియోగం చేసుకోవాలని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ కోరారు. మంగళవారం కుత్బుల్లాపూర్ డివిజన్ వాజ్‌పేయ్‌నగర్‌కు చెందిన ఎస్.హర్షిణి చిన్నారికి వైద్య ఖర్చుల కోసం రూ.2 లక్షలు మంజూరు కావడంతో బాధిత కుటుంబానికి అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి సహాయనిధి అనారోగ్యంతో బాధపడుతూ ఆపదలో ఉన్న పేదకు వరం లాంటిదన్నారు. అర్హులైన నిరుపేదలు దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మౌలిక వసతులు కల్పించాలని..

దూలపల్లి ఇండస్ట్రియల్ వెల్ఫేర్ అసోషియేషన్ ప్రతినిధులు మంగళవారం ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌ను కలిసి.. దూలపల్లి పారిశ్రామికవాడ ప్రధాన రోడ్డు నిర్మాణంతో పాటు అప్రోచ్ రోడ్లను నిర్మించాలని, అదేవిధంగా ఇండస్ట్రియల్ ఏరియాలో మౌలిక సదుపాయలు కల్పించాలని వినతిపత్రాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అసోషియేషన్ అధ్యక్షుడు వెంకటేశ్వర్‌రావు, ప్రధాన కార్యదర్శి అడుసుమిల్లి సాంబశివరావు, ఉపాధ్యక్షులు ఆంజనేయులు, కోశాధికారి వెంకటేశ్వర్‌రావు, సభ్యులు ఇక్బాల్, శివసుందర్, శశికాంత్, మేఘనాథ్‌రెడ్డి, మూర్తి, శంకర్‌రెడ్డి, రమేశ్, తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య పరిష్కరించాలని..

గాజులరామారం డివిజన్ లాల్‌సాహెబ్ గూడ ఫేజ్-2 కైసర్‌నగర్ నుంచి మంజీరా పైపులైన్ వేయించగా ఎన్నికల కోడ్ రావడంతో కనెక్షన్ కలపలేదని, దానిని పునఃప్రారంభించి, మంచినీటి సమస్యను పరిష్కరించాలని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ దృష్టికి తీసుకెళ్లగా, విషయాన్ని జలమండలి అధికారులతో ఫోన్‌లో మాట్లాడి సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు.

దేవాదాయ శాఖ ఆధీనంలోకి కొండాపూర్ వేంకటేశ్వరస్వామి దేవాలయం

కొండాపూర్, నవంబర్ 19: కొండాపూర్‌లోని వేంకటేశ్వర స్వామి దేవాలయం దేవాదాయ శాఖ ఆధీనంలోకి చేరింది. మంగళవారం దేవాదాయ ధర్మాదాయ శాఖ రంగారెడ్డి జిల్లా సహాయ కమిషనర్ టీ.శేఖర్, పరిశీలకులు మోహన్‌రెడ్డి, రంగారెడ్డి జిల్లా పశ్చిమ విభాగం సూపరింటెండెంట్ సీ.మోహన్ విచ్చేసి ఆలయ హుండీ, ఇతర వాటికి దేవాదాయ ధర్మాదాయ శాఖకు సంబంధించిన స్టిక్కర్లను అతికించారు. ఇకపై దేవాలయం దేవాదాయ శాఖ ఆదీనంలో ఉంటుందని ఆలయ సిబ్బందికి తెలియజేశారు. ఆలయానికి సంబంధించిన పూర్తి బాధ్యత ఇకపై దేవాదాయ ధర్మాదాయ శాఖనే చూసుకుంటుందాన్నారు.

అంతర్జాతీయ ఖోఖోలో విజేత వినీత

● అభినందించిన ఎమ్మెల్యే కృష్ణారావు

అంతర్జాతీయ ఖోఖో పోటీల్లో విజేతగా నిలిచిన వినీతను అభినందిస్తున్న ఎమ్మెల్యే కృష్ణారావు, చిత్రంలో కార్పొరేటర్ సతీశ్‌గౌడ్

బాలానగర్, నవంబర్ 19: అంతర్జాతీయ ఖోఖో పోటీల్లో తలపడి విజేతగా నిలిచి తెలంగాణ ఖ్యాతిని పెంచడం అభినందనీయమని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. మంగళవారం కూకట్‌పల్లిలోని ఎమ్మెల్యే కార్యాలయంలో బాలానగర్ డివిజన్ సాయినగర్‌కు చెందిన గోపాల్ నాయక్ కుమార్తె వినీత ఖోఖో క్రీడాకారిని ఇండోనేపాల్ చాంపియన్‌షిప్ పోటీల్లో తలపడి ప్రథమ బహుమతి గెలిచి బంగారు పథకం సాధించినందున ఎమ్మెల్యే కృష్ణారావు, ఫతేనగర్ కార్పొరేటర్ పండాల సతీశ్‌గౌడ్ శాలువాకప్పి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిరుపేద కుటుంబం నుంచి వచ్చిన క్రీడాకారిణి వినీత అంతర్జాతీయ ఖోఖో పోటీల్లో పాల్గొని ప్రతిభ కనబరచడం సంతోషదాయకం అన్నారు. వినీత ఖోఖో క్రీడల్లో తలపడి తెలంగాణ ఖ్యాతిని పెంపొందింపజేయడం హర్షణీయం అన్నారు. అదేవిదంగా ప్రపంచ వ్యాప్తంగా థాయిలాండ్‌లో జరిగే పోటీలకు వినీత ఎంపిక కావడం శుభదాయకం అన్నారు. పట్టుదల ఉంటే సాధించలేనిది అంటు ఉండదని వినీత నిరూపించింది అన్నారు. థాయిలాండ్‌లో నిర్వహించే ఖోఖో పోటీల్లో వినీతకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. బాలురతో పాటు బాలికలు కూడా క్రీడల్లో తలపడి సత్తా చాటడం హర్షణీయం అన్నారు. భవిష్యత్‌లో మరిన్ని పోటీల్లో తలపడి తెలంగాణ ఖ్యాతిని మరింత పెంచేలా కృషి చేయాలని వినీతకు సూచించారు. కార్యక్రమంలో భాగయ్య, సురేందర్‌నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

ఫిన్ స్విమ్మింగ్‌లో సత్తా చాటిన దీక్ష స్కూల్ విద్యార్థిని

ఫిన్ స్విమ్మింగ్ స్టేట్ లెవల్ పోటీలో గోల్డ్ మెడల్స్‌తో సత్తా చాటిన దీక్ష స్కూల్ విద్యార్థిని ఎం.లిఖిత గౌడ్‌ను అభినందిస్తున్న దీక్షస్కూల్ చైర్మన్ పి.శివయ్య, తదితరులు

దుండిగల్, నవంబర్ 19: దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని బౌరంపేట్‌లోని బ్లూవేవ్ స్విమ్ అకాడమీలో ఇటీవల జరిగిన స్టేట్ లెవల్ ఫిన్ స్విమ్ కాంపిటీషన్‌లో సూరారంలోని దీక్ష స్కూల్ విద్యార్థిని పాల్గొని సత్తా చాటింది. దీక్ష స్కూల్‌లో 9వ తరగతి చదువుతున్న ఎం.లిఖిత గౌడ్ అనే విద్యార్థిని 50మీటర్లు, 100మీటర్లు, 200మీటర్లు, 400మీటర్ల బైఫిన్‌లలో ఈది గోల్డ్ మెడల్స్ సాధించింది. దీంతో మంగళవారం దీక్ష స్కూల్ చైర్మన్ పి.శివయ్య, లిఖితగౌడ్‌ను పుష్పగుచ్ఛంతో సత్కరించి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. లిఖితగౌడ్ భవిష్యత్‌లో పాల్గొనే పోటీల్లో స్కూల్ తరుపునుంచి తమ సహాయ సహకారాలు ఎప్పటికీ ఉంటాయని, అదేవిధంగా డిసెంబర్‌లో జరిగే నేషనల్ లెవల్ ఫిన్ స్విమ్మింగ్ కాంపిటీషన్‌లో మంచి ప్రతిభ కనబరిచి గోల్డ్ మెడల్ సాధించాలని ఆకాంక్షించారు. స్విమ్ కోచ్ విజయ్ సింగ్‌ను సైతం శివయ్య అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ ఎస్.వీరేశలింగం, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థులతో పాటు లిఖిత గౌడ్ తల్లిదండ్రులు పాల్గొని అభినందనలు తెలియజేశారు.

చీకటిలోనే దుండిగల్ మున్సిపాలిటీ సమావేశం

చీకటిలోనే సమావేశం నిర్వహిస్తున్న దుండిగల్ మున్సిపాలిటీ అధికారులు

మున్సిపల్ కార్యాలయం దారిలో వెలగని వీధి దీపాలు

దుండిగల్, నవంబర్ 19: దుండిగల్ మున్సిపాలిటీ కార్యాలయ సమావేశ మందిరంలో మంగళవారం మధ్యాహ్నం సమగ్ర కుటుంబసర్వేపై నిర్వహించిన సమావేశం ఆద్యంతం చీకటిలోనే కొనసాగింది. మధ్యాహ్నం రెండు గంటల ప్రాంతంలో పోయిన కరెంట్ సాయంత్రం ఐదు గంటలు అవుతున్నప్పటికీ రాలేదు. దీంతో మున్సిపల్ అధికారులు చీకటిలోనే కార్యక్రమాన్ని ప్రారంభించి, చీకటిలోనే ముగించాల్సి వచ్చింది. అదే విధంగా సమీపంలోని దుండిగల్ పోలీస్‌స్టేషన్‌లోనూ కరెంట్ లేకపోవడంతో ఫిర్యాదు దారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సాయంత్రమవుతున్నా కరెంట్ సప్లయ్ లేకపోవడంతో ఫిర్యాదు దారులకు ఎక్‌నాలెడ్జ్‌లు ఇవ్వలేని పరిస్థితి నెలకొంది. దుండిగల్ మున్సిపాలిటీలోని డీ.పోచంపల్లి సబ్‌స్టేషన్ పరిధిలో కరెంట్ కోతలకు సమయపాలన అనేది లేకుండా పోతుందని స్థానికులు పేర్కొంటున్నారు.

రెండు నెలలుగా వెలగని వీధి దీపాలు..

కాగా దుండిగల్ పోలీస్‌స్టేషన్ సమీపం నుంచి మున్సిపల్, తాసీల్దార్ కార్యాలయం మీదుగా డబుల్‌బెడ్ రూం ఇండ్ల వరకు గడిచిన రెండు నెలలుగా రాత్రి పూట వీధి దీపాలు వెలగడం లేదని ప్రజలు వాపోతున్నారు. ఫలితంగా చిమ్మచీకటిలో రాత్రిపూట ఈ రహదారి వెంట రాకపోకలు కొనసాగించాలంటే భయమేస్తుందని వాపోతున్నారు. ముఖ్యంగా మహిళలు, యువతులు, చిన్నారులు, వృద్ధులు చాలా ఇబ్బందులు పడుతున్నట్లు సమాచారం. మున్సిపాలిటీ అధికారులు స్పందించి వీధి దీపాలు వెలిగేలా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

ఉచిత వైద్యశిబిరాన్ని ప్రారంభిస్తున్న డీసీపీ సురేశ్ కుమార్

అల్లాపూర్, నవంబర్ 19: ప్రజలు ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని బాలానగర్ డీసీపీ కె.సురేశ్ కుమార్ (ఐపీఎస్) అన్నారు. మంగళవారం కూకట్‌పల్లిలోని రామ్‌దేవ్‌రావు హస్పిటల్ ఆవరణలో రీక్రియేషన్ క్లబ్ గ్రేస్ క్యాన్సర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని బాలానగర్ అడిషనల్ డీసీపీ సత్యనారాయణ, కూకట్‌పల్లి ఏసీపీ శ్రీనివాస్‌రావుతో కలిసి డీసీపీ సురేశ్ కుమార్ ప్రారంభించారు. కార్యక్రమంలో కూకట్‌పల్లి ఇన్‌స్పెక్టర్ ముత్తు, ఎస్సైలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

GLAND INSTITUTE OF PHARMACEUTICAL SCIENCES
Sy.No: 551, Shangri-La, Kothapet (V), Shivampet (M)Nr.Narsapur, Medak Dist - 502313
Website: www.glandcollege.org
ADMISSION NOTIFICATION FOR B-CATEGORY SEATS
Applications are invited to B-Category Seats for the A.Y 2024-2025
B.PHARMACY - 30 SEATS
Students can apply by taking application from college website or office on or before 25-11-2024. Seats will be allotted as per the guidelines of TGCHE.
Sd/ PRINCIPAL
9666653882, 9705198383

జాతీయ రహదారిపై మురుగు

చందానగర్ సర్కిల్ పరిధిలోని మదీనాగూడ జాతీయ రహదారిపై మురుగు నీటి నిల్వ తీవ్ర దుర్గంధాన్ని అసౌకర్యాన్ని కలిగిస్తున్నది. ఇక్కడి జాతీయ రహదారిపై బస్ స్టాప్ సమీపంలో ఈ పరిస్థితి కొద్ది రోజులుగా నెలకొని ఉన్నది. రహదారి పక్కన ఉన్న డ్రైనేజీ పూర్తిగా వ్యర్థాలు, నిర్మాణ వ్యర్థాలతో నిండిపోవటంతో మురుగు నీరు రహదారిపైకి వస్తున్నది. సమీపంలో పలు భారీ నిర్మాణలకు సంబంధించిన వ్యర్థాలు, వ్యాపార వాణిజ్యాల వ్యర్థాలు సైతం డ్రైనేజీలోకి చేరటం ఇందుకు ప్రధాన కారణంగా మారింది. ఫలితంగా జాతీయ రహదారిపై నిత్యం ప్రయాణించే వాహనాలకు మురుగు నీటి దుర్గంధం తీవ్ర అసౌకర్యాన్ని కల్పిస్తున్నా.. అధికారులు స్పందించకపోతుండటం పట్ల ప్రజలు అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. – మియాపూర్, నవంబర్ 19

నేడు కరెంట్ ఉండని ప్రాంతాలు

కేపీహెచ్‌బీ కాలనీ, నవంబర్ 19: కూకట్‌పల్లి విద్యుత్ సెక్షన్ పరిధిలో విద్యుత్‌లైన్ మరమ్మతులు, చెట్ల కొమ్మల తొలగింపు పనుల కారణంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఏఈ చైతన్య ఓ ప్రకటనలో తెలిపారు. నేడు ఉదయం 11 నుంచి సాయంత్రం 4 గంటల వరకు దయార్‌గూడ, దేవినగర్, కేరళ బస్తీ, రామయ్యనగర్, శాంతినగర్, వెంకట్‌రావునగర్ పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోతుందన్నారు. విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

- బాలానగర్: చందన హాస్పిటల్ ఫీడర్ పరిధిలోని ఆనంద్‌నగర్, అమర్‌జ్యోతి కాలనీ, భావనకాలనీ, సెంటర్‌పాయింట్, పద్మజానగర్, రిజిస్ట్రేషన్ ఆఫీస్, గణేశ్ టెంపుల్, ఎస్‌వీఆర్ హోమ్స్ ప్రాంతాల్లో ఉదయం 10 నుంచి ఒంటిగంట వరకు.
- సాయిబాబా టెంపుల్ ఫీడర్ పరిధిలోని చింతారెడ్డికాలనీ, జయనగర్, సాయిబాబా టెంపుల్ మల్లారెడ్డి ఇంటి వెనుక భాగం, ఎస్ఆర్ ప్లాజా, జేపీ అపార్ట్‌మెంట్స్, ఎస్‌డీఎం అపార్ట్‌మెంట్స్ తదితర ప్రాంతాల్లో ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఉద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుంది బోయిన్‌పల్లి సెంట్రల్ బ్రేక్‌డౌన్ (సీబీడీ) ఏడీఈ పణ్యాల శ్రీనివాస్‌రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

హెచ్‌సీయూలో విద్యార్థుల ఆందోళన

హాస్టల్‌లో కెటిల్స్ వాడినందుకు రూ.30వేల జరిమానా విధించిన చీఫ్ వార్డెన్

ఆందోళన చేస్తున్న విద్యార్థులు

కొండాపూర్, నవంబర్ 19: గచ్చిబౌలిలోని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులు ఆందోళన చేపట్టారు. హాస్టళ్లలో సరైన వసతులు కల్పించకుండా చిన్నపాటి సాకులను చూపుతూ.. వేలల్లో జరిమానాలు విధిస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్న చీఫ్ వార్డెన్ సువాశిస రాణాకు వ్యతిరేకంగా మంగళవారం వర్సిటీ స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్ఎఫ్ఐ) విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ.. చీఫ్ వార్డెన్ ఫ్లయింగ్ స్క్వాడ్ ఇష్టానుసారంగా హాస్టళ్లపై రైడ్‌లు చేస్తున్నారని, అర్ధనగ్నంగా ఉన్న విద్యార్థుల వీడియోలు తీస్తూ, ప్రైవసీకి ఇబ్బంది కలిగించేలా ప్రవర్తిస్తున్నారన్నారు. హాస్టల్ గదిలో వేడి నీళ్ల కోసం కెటిల్స్ వాడినందుకు ఏకంగా రూ.30వేల జరిమానా విధించారన్నారు. హాస్టల్స్‌లో వేడి నీటి సౌకర్యానికి వసతులు లేవని, మెస్‌లలో సైతం వసతులు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. సరైన వసతులు కల్పించడంలో విఫలమవుతుండడంతో పాటు విద్యార్థుల పట్ల అమానుషంగా వ్యవహరిస్తున్న చీఫ్ వార్డెన్‌ను వెంటనే తొలగించాలంటూ డిమాండ్ చేశారు. విద్యార్థులకు సరైన వసతులు కల్పించడంలో అడ్మినిస్ట్రేషన్ ఫెయిల్ అయిందని, వెంటనే వసతులు కల్పించడంతో పాటు వార్డెన్‌ను తొలగించాలని డిమాండ్ చేశారు.

సబ్ స్టేషన్ల నిర్మాణానికి ఎకరం స్థలం కేటాయించండి

హెచ్ఎండీఏ కమిషనర్‌ను కోరిన పీఏసీ చైర్మన్ గాంధీ

మియాపూర్, నవంబర్ 19: శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని మయూరీనగర్, నల్లగండ్ల హుడా కాలనీల్లో విద్యుత్ సబ్ స్టేషన్‌ల ఏర్పాటుకు స్థలం కేటాయించాలని పీఏసీ చైర్మన్ అరెకపూడి గాంధీ మంగళవారం హెచ్ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్‌ను కోరారు. వాటి ఏర్పాటు ద్వారా ప్రజలకు మరింత మెరుగైన విద్యుత్ సేవలను అందించవచ్చునన్నారు. ఈ మేరకు కమిషనర్‌ను మంగళవారం ఆయన కార్యాలయంలో కలిసి విన్నవించారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ.. నియోజకవర్గంలో రెండో పెద్ద కాలనీల జనాభా అధికంగా ఉన్నందున విద్యుత్ సేవల్లో అంతరాయం లేకుండా విద్యుత్ సబ్ స్టేషన్‌ల ఏర్పాటు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందన్నారు. స్థలం కేటాయింపును చేపట్టగానే యుద్ధ ప్రాతిపదికన సబ్ స్టేషన్ నిర్మాణ పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెచ్చేలా కృషి చేస్తామని గాంధీ పేర్కొన్నారు. నియోజకవర్గంలో ప్రభుత్వ స్థలాలతో పాటు పార్కులను పరిరక్షించాలని కోరారు.

మౌలిక వసతుల కల్పనకు కృషి

అల్లాపూర్, నవంబర్ 19: డివిజన్ ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని కార్పొరేటర్ సబీహాబేగం అన్నారు. అల్లాపూర్ డివిజన్ పరిధిలోని రాజీవ్‌గాంధీనగర్ ప్రధాన కూడలి వద్ద జరుగుతున్న ఓపెన్ పార్కు నిర్మాణ పనులను మంగళవారం అధికారులతో కలిసి పరిశీలించారు. కార్యక్రమంలో అబ్దుల్ హమీద్, బాబా, సయ్యద్ హమీద్, సలీమ్, తదితరులు పాల్గొన్నారు.

బాలానగర్ ఎక్సైజ్ స్టేషన్‌లో ద్విచక్ర వాహనాలకు వేలం

బాలానగర్, నవంబర్ 19: వివిధ కేసుల్లో పట్టుబడిన ద్విచక్ర వాహనాలకు బాలానగర్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్‌లో వేలం పాట నిర్వహించారు. మంగళవారం బాలానగర్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ ఆవరణలో 13 ద్విచక్ర వాహనాల వేలం పాట కార్యక్రమానికి మేడ్చల్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఫయాజుద్దీన్ హాజరయ్యారు. బాలానగర్ ఎక్సైజ్ సీఐ వేణుకుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేలం పాటలో 7 ద్విచక్ర వాహనాలకు పలువురు పోటీపడి దక్కించుకున్నారు. కాగా మరో 6 వాహనాలకు వేలం పాటకు ఎవరు కూడా ఆసక్తి కనబరచలేదు. కాగా 7 ద్విచక్ర వాహనాల్లో 4 వాహనాలు నడింపించడానికి అనువుగా ఉండగా మరో 3 వాహనాలు స్క్రాప్ కింద వేలం వేశారు. 7 వాహనాలకు గాను మోటార్ వెహికల్ ఎన్స్‌పెక్టర్ (ఎంవీఐ) ఇచ్చిన ధరల ప్రకారం.. రూ.1,18,500లు కాగా వేలం ద్వారా రూ.1,27,500 వేలం పాట ద్వారా ప్రభుత్వానికి ఆదాయం వచ్చింది. కాగా జీఎస్టీతో కలిపి రూ.1,50,450 ఆదాయం సమకూరినట్లు సీఐ వేణుకుమార్ పేర్కొన్నారు. కోర్టు అనుమతితో త్వరలో మరికొన్ని ద్విచక్ర వాహనాలకు వేలం పాట నిర్వహించనున్నట్లు తెలిపారు.

పెండింగ్ పనులు పూర్తి చేయాలి

కాలనీవాసులతో చర్చిస్తున్న కార్పొరేటర్ నర్సింహ యాదవ్

బాలానగర్, నవంబర్ 19: ఓల్డ్‌బోయిన్‌పల్లి డివిజన్ పరిధి భవానీనగర్‌లో పెండింగ్‌లో ఉన్న రోడ్డు పనులను తక్షణమే చేపట్టాలని స్థానిక కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం డివిజన్ పరిధి భవానీనగర్‌లో పర్యటించి స్థానికులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రోడ్డు పనులు పెండింగ్‌లో ఉండటంతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు గురవుతున్న సందర్భంగా ఆయా పనులను తక్షణమే చేపట్టాలని సూచించారు. ప్రజలకు ఇబ్బందులు కలిగించకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రజల నుంచి ఫిర్యాదులు రాకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపైనే ఉందన్నారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు సాయిలు, సుందర్, శేఖర్, రాములు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

గుర్తుతెలియని మృతదేహం లభ్యం

జగద్గిరిగుట్ట, నవంబర్ 19: గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం జగద్గిరిగుట్ట పోలీస్‌స్టేషన్ పరిధిలో లభ్యమైంది. పోలీసుల వివరాల మేరకు జగద్గిరిగుట్ట వేంకటేశ్వరాలయం మెట్లమార్గంలో వృద్ధుడు(55) పడిపోయినట్టు మంగళవారం మధ్యాహ్నం సమచారం అందింది. పరిశీలించగా అతను అప్పటికే చనిపోయాడు. ఈమేరకు మృతదేహాన్ని గాంధీకి పంపి కేసు నమోదు చేశారు. మృతుని సంబంధీకులు, అతని సమాచారం తెలిసినవారు పోలీస్‌స్టేషన్‌లో సంప్రదించాలని సూచించారు.

PUBLIC NOTICE
Public are hereby informed that my client M/s LIC Housing Finance Ltd., having its Area office at Chandanagar, are proposing to consider a housing loan, to be advanced to Smt. Ramya Krishna Chundoori, W/o. Sri. Naresh Chundoori, vide Loan Account No. 7001300002712, from their rightful owner M/s. SRS Projects, with respect to the property All that the duplex house comprising of ground, first and second floors with a total build up area of 2635 Sft., on Plot bearing No. 24, admeasuring 180 Sq. Yards, in the layout under the name and style KNR Green Valley developed in the land bearing Sy. No. 336, situated at Nizampet Village & Grampanchayat, Quthbullapur Mandal (Now Bachupally Mandal), Medchal-Malkajgiri District.
If any person/s has/have any objection for the loan to be advanced by my client are any matter of claims in respect of the said property, the same may be intimated to the undersigned in writing within 15 days from the date of the publication of this notice, failing which my client may consider the loan application in favor of Smt. Ramya Krishna Chundoori, W/o. Sri. Naresh Chundoori, any objections there after shall not be entertain and shall be deemed to have been waived.
Sd/- M/S. ARUN & ASSOCIATES
Advocates
Room No. 6, 4th Floor, Srinath Commercial Complex, S.D. Road, Secunderabad. Ph: 8008059359

ఆర్టీసీ కార్మిక సంఘాలపై ఆంక్షలు ఎత్తేయాలని సీఐటీయూ ధర్నా

జీడిమెట్ల డిపో ముందు ధర్నా చేపడుతున్న ఆర్టీసీ, సీఐటీయూ నేతలు

కుత్బుల్లాపూర్, నవంబర్ 19: 2019 డిసెంబర్ నెల నుంచి ఆర్టీసీ కార్మిక సంఘాలపై విధించిన ఆంక్షలు ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం జీడిమెట్ల డిపో ముందు సీఐటీయూ ఆధ్వర్యంలో కార్మికులు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా సీఐటీయూ కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్ మాట్లాడుతూ.. పని గంటలు పని వేళలు పనిభారాలు విపరీతంగా పెంచారని, వారంలో ఆరు రోజుల పాటు సింగిల్ క్రూ డ్యూటీలు వేస్తుండటం పట్ల కార్మికులు తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతున్నారని, దీనికి తోడు కార్మిక సంఘాలపై ఉన్న ఆంక్షలు వెంటనే ఎత్తివేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో రాబోయే రోజుల్లో ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు రావుల స్వాతి, శ్రీను, మల్లారెడ్డి, భాషా, ఆంజనేయులు, యాదవరెడ్డి, తిమ్మప్ప, వీరేశ్, దుర్గానాయక్, మల్లారెడ్డి, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

కార్తిక మాసాన్ని పురస్కరించుకొని నగరంలో కార్తిక వన భోజనాలు పలు చోట్ల జరుగుతున్నాయి. గచ్చిబౌలి జీపీఆర్‌ఏ క్యాంపస్‌లో స్థానికులు శివ పార్వతులకు పూజలు చేసి మంగళవారం వన భోజనాలు నిర్వహించారు. బంధువులు, స్నేహితులు అంతా ఉసిరి చెట్టు నీడలో సమూహమై ప్రత్యేక పూజలు చేసి వన భోజనాలను చేశారు. ఈ సందర్భంగా ప్రకృతితో మనష్యుల బంధం పెనవేసుకుందని పెద్దలు చిన్నారులకు చెప్పారు.

ప్రహరీ నిర్మించాలని..

కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్‌కు వినతిపత్రం అందజేస్తున్న కార్పొరేటర్ రవీందర్‌రెడ్డి

బాలానగర్, నవంబర్ 19: బాలానగర్ డివిజన్ సాయినగర్, కళ్యాణినగర్‌లో ప్రహరీగోడ నిర్మాణం చేపట్టాలని కోరుతూ కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్‌కు మంగళవారం బాలానగర్ కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చెరబండరాజునగర్ శ్మశానవాటికను ఆనుకొని ఉన్న గోడ కళ్యాణినగర్ కట్టమైసమ్మ ఆలయం వెనుకవైపు నుంచి పాములు ప్రవేశిస్తుండటంతో కాలనీవాసులు భయభ్రాంతులకు గురవుతున్నారని పేర్కొన్నారు. అదేవిధంగా సాయినగర్‌లో కెమికల్ నాలా సమీపం నుంచి ఇండ్లలోకి పాములు ప్రవేశిస్తున్నాయని తెలిపారు. కాలనీవాసుల భద్రత కోసం ప్రహరీ నిర్మాణం చేపట్టాలని సూచించారు.

IN THE COURT OF THE HON'BLE
II ADDITIONAL CHIEF JUDGE,
CITY CIVIL COURTS, AT : HYDERABAD
O.S. No. 215 OF 2024
Between:
D.Sai Madhukar @ D.Madhukar Sai and Another ...Plaintiffs
AND
D.Yadaiah @ Yadagiri and Others ...Defendants
To
1) Chapalamadugu Radhakrishna Kumar, S/o. Narasiah, Aged about 68 years, Occ: Managing Partner, Sri Venkateswara Constructions. ...(D-7)
2) Chandra Siddartha, S/o. Sri Ch.Venkateshwarlu, Aged about 34 years, Occ: Managing Partner, Sri Venkateswara Constructions. ...(D-8)
Both are R/o. 601, Udaya Vensor Apartments, H.No. 2-40/59/60/61/601, Jubilee Gardens Layout, Kondapur, Hyderabad.
Take notice that the above-named plaintiffs have filed a suit for Partition and Separate Possession against you. The said case has been posted to 03-12-2024 before the above mentioned Court for your appearance. Therefore, can appear before the above-mentioned Court on the above said date at 10.30 A.M. either in person or through Pleader. Otherwise, the matter will be decided Ex. Parte.
(BY ORDER OF THE COURT)
Sd/- M/s. G.KAMALAKAR
J.RAJASHEKHAR REDDY, Advocates
Plot No. 5, Road No. 2/1, Besides Suryodaya Colony Community Hall, Suryodaya Colony, L.B.Nagar, Hyderabad- 500 074,
Mobile No: 9642160320.